




సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 08 సెప్టెంబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 208


## నెల్లూరును ... నేరరాజధానిగా మార్చిన జగన్‌రెడ్డి!







- జగన్‌రెడ్డి జమానాలో హంతకులకు ప్రమోషన్లు
- సీఎం అయిన తొలి రోజు నుంచే దాడుల పర్వం
- కాకాణి నేతృత్వంలోనే క్రైం కేపిటల్‌గా నెల్లూరు
- కొండలను మింగిన అనకొండ మంత్రి కాకాణి
- దళితులను వెంటపడి చంపుతున్న వైసీపీనేతలు
- గళమెత్తిన దళితగళాలపై జగన్‌రెడ్డి ఉక్కుపాదం
- కరుణాకర్ మృతికి కారకుడు కావలి ఎమ్మెల్యేనే
- కావలిలో నిప్పులు చెరిగిన నారా లోకేష్
- కరుణాకర్ కుటుంబానికి యువనేత అండ



4,5

జాతీయం

దేశప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడమే

### భారత్ జోడో యాత్ర లక్ష్యం

కన్యాకుమారిలో ప్రారంభమైన
కాంగ్రెస్ నేత రాహుల్ పాదయాత్ర

8




అంతర్జాతీయం

### అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధిగా వేదాంత పటేల్!

9



# మహాపురుషుడి మైలురాళ్లు



## ఎస్.ఆర్.బి.సి.

శ్రీశైలం కుడి కాలువ నిర్మించి
కర్నూలు, కడప జిల్లాలలో
1లక్షా 90వేల ఎకరాలకు
సాగునీరు అందించిన
రైతుబాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్

- టి.డి జనార్ధన్

## రైతు, మహిళ, యువజన సంఘాలు

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

కుప్పంలో రైతు, మహిళ, యువజన సంఘాలు
ఏర్పరిచి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి
స్వయం అభివృద్ధికి శ్రీకారం చుట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



## కుక్క కాటు Vs చెప్పు దెబ్బ

# పప్పు Vs గన్నేరు పప్పు

**పప్పు**

1. పప్పు పుష్టికరమైన ఆహారమే. దానివల్ల ఎవరికీ నష్టంలేదు.
2. ప్రపంచంలోని పేరెన్నికల స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో డిగ్రీ సాధించారు.
3. క్రమం తప్పకుండా ఆస్తుల ప్రకటన
4. ఎటువంటి మచ్చలేకుండా ప్రజాజీవితంలో అంకితమైన ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు వారసత్వం.
5. పంచాయితీరాజ్ మంత్రిగా మూడేళ్లలో 26వేల కి.మీ సిమెంటు రోడ్లు నిర్మించి రికార్డు సృష్టించారు.

**గన్నేరు పప్పు**

1. జగన్ రెడ్డి లాంటి గన్నేరువప్పు మాత్రం ప్రాణాంతకమైనది.
2. ఏంచదివారో చెప్పకోలేని దుస్థితి. పదో తరగతి ప్రశ్నపత్రాలు కొట్టేసిన చరిత్ర.
3. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు కొట్టేసి 16నెలలు చిప్పకూడు తిన్న చరిత్ర.
4. తాతతండ్రుల నుంచి అంతా నేరమయమైన జీవనమే, ఫ్యాక్షన్ చరిత్ర.
5. ముఖ్యమంత్రిగా ఉండి కనీసం సొంత నియోజకవర్గం పులివెందులలో బస్టాండు కట్టలేని అసమర్థుడు. కొత్తరోడ్ల మాట అలా ఉంచి రోడ్లపై కనీసం గోతులు పూడ్చలేని దుస్థితి.

## పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 21-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి
హామీ : ఉద్యోగాల విప్లవం సృష్టిస్తా

86

95% హామీల అమలు అంటే ఇదేనా?



ఉద్యోగాల విప్లవం హామీతో నిరుద్యోగుల హర్షం

**నేడు**

మూడేళ్లలో ఒక్క డీయస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు...
3 లక్షల మందికి పైగా ఉద్యోగులు తొలగింపు..
నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# నెల్లూరును నేరరాజధానిగా మార్చిన జగన్ రెడ్డి!

(చైతన్యరథం ప్రత్యేకప్రతినిధి - నెల్లూరు)

రాష్ట్రానికి మూడు రాజధానులు తెస్తానని జగన్ రెడ్డి అంటున్నారు. వాస్తవానికి ఆయన తయారుచేసిన 4వ రాజధానిని మర్చిపోయారు... నెల్లూరుని క్రైం క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేసారని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. మర్డర్లు, మానభంగాలు, భూ కబ్జాలు, పోలీసుల హింసకి నెల్లూరు రాజధానిగా మారింది. వాటాలు వేసుకొని మరీ నెల్లూరు జిల్లాని వైసిపి నేతలు పంచేసుకుంటున్నారని అన్నారు. కావలిలో వైసిపినేతల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్ కుటుంబాన్ని లోకేష్ బుధవారం పరామర్శించారు. కరుణాకర్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ...నెల్లూరు జిల్లా లో జరుగుతున్న మర్డర్లు, అత్యాచారాలు, భూకబ్జాలు, పోలీసుల హింస వెనుక ఉన్నది వైసిపి నేతలేనని లోకేష్ ఆరోపించారు. కావలిలో లోకేష్ ఏమన్నారో ఆయన మాటల్లోనే..!



కావలిలో నిప్పులు చెరిగిన యువనేత లోకేష్

## దళితద్రోహి జగన్ రెడ్డి!

జగన్ రెడ్డి దళిత ద్రోహి. ఆయన సీఎం అయిన మొదటి రోజునుండే దళితులపై దాడులు మొదలయ్యాయి. వైసిపి పాలనలో దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసారు. జగన్ రెడ్డి పాలనలో దళితుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదు. ఓడిస్తే అన్నీ డోర్ డెలివరీ అన్న జగన్ రెడ్డి గారు దళితుల శవాల్ని డోర్ డెలివరీ చేస్తున్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టించారు. ఎస్సీ కార్పోరేషన్ ని నిర్వీర్యం చేసారు. దళితుల అభివృద్ధి కోసం ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసారు. దళిత మేధావులను టార్గెట్ చేసి మరీ చంపుతున్నారు వైసిపి నేతలు. జగన్ రెడ్డి పరిపాలనలో దళితులకు ప్రశ్నించే హక్కు లేదు. హక్కుల కోసం పోరాడితే చంపేస్తారు. రాష్ట్రంలో అంబేద్కర్ గారి రాజ్యాంగం అమలు లేదు రాజారెడ్డి రాజ్యాంగం అమలులో ఉంది. దళితులను చంపిన, హింసించిన ఏ ఒక్క కేసు లోనూ వైసిపి నేతలకు శిక్ష పడలేదు. దళితులు ఎవరైనా ప్రశ్నిస్తే పిచ్చోళ్లనే ముద్ర వేసి వేధించి చంపేస్తున్నారు వైసిపి నేతలు.

## జగన్ రెడ్డి ప్రైస్ ట్యాగ్ సీఎం!

వైసిపి నేతలు మర్డర్లు చేసినా, అత్యాచారాలు చేసినా జగన్ రెడ్డి గారు ఒక ప్రైస్ ఫిక్స్ చేస్తారు. రేప్ కి ఇంత, మర్డర్ కి ఇంత అని రేటు ఫిక్స్ చేసారు. న్యాయం కోసం పోరాడటానికి లేదు, నిందితుల్ని శిక్షించరు. వారిచ్చిన డబ్బు తీసుకొని నోరుమూసుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతుంది ఇదే. విశాఖలో దళిత డాక్టర్ సుధాకర్ గారు మాస్క్ అడిగినందుకు పిచ్చోడనే ముద్ర వేసి చంపేశారు. తూర్పుగోదావరి జిల్లా లో దళిత యువకుడు వరప్రసాద్ అక్రమ ఇసుక రవాణా కి అడ్డుపడ్డాడని వైసిపి నేతలు, పోలీసులు కలిసి గుండు కొట్టించారు. కాకినాడ లో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం ని వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసాడు. చీరాల లో దళిత యువకుడు కిరణ్ మాస్క్ పెట్టుకోలేదని పోలీసులు కొట్టి చంపేసారు. తిరుపతి లో డాక్టర్ అనితా రాణి వైసిపి అక్రమాలకు సహకరించలేదని వేధించారు. చిత్తూరులో జే బ్రాండ్ లిక్కర్ దందా గురించి ప్రశ్నించిన దళిత యువకుడు ఓం ప్రతాప్ ని వైసిపి నేతలు చంపేసారు. జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం లో దళిత మహిళ నాగమ్మ ని అత్యాచారం చేసి చంపేస్తే ఈ రోజు వరకూ కుటుంబానికి న్యాయం జరగలేదు. దళాయిలు చెల్లించమని అడిగినందుకు కానిస్టేబుల్ ప్రకాష్ పై అక్రమ కేసులు పెట్టి సర్వీస్ నుండి తొలగించారు. వైసిపి ప్రభుత్వ చెత్త నిర్ణయాలను ఎండగడుతున్న మహాసేన రాజేష్ పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. అతని వారు కూడా దాగేసుకున్నారు.

## ఎమ్మెల్యే రామిరెడ్డిని అరెస్టుచేస్తేనే న్యాయం

అనేక సార్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దగ్గరకి వెళ్లి వేడుకున్నా కరుణాకర్ ని వదిలి పెట్టలేదు. ఎమ్మెల్యే, ఆయన బినామీ పాలో ఎమ్మెల్యే సుకుమార్ రెడ్డి కలిసి ఒక మల్టీప్లెక్స్ కట్టాలి అని ప్లాన్ చేసుకున్నారు. దానికి కరుణాకర్ ఇల్లు కూడా కావాల్సి వచ్చింది. ఇల్లు లాక్కోవడానికే కరుణాకర్ ని అంతగా వేధించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అరెస్ట్ చేస్తేనే కరుణాకర్ కుటుంబానికి న్యాయం జరుగుతుంది. ఎమ్మెల్యే అక్రమాలు అన్నీ ఇన్నీ కావు గ్రావెల్ దందా లో కోట్లు కొల్లగొడుతున్నారు. ఇంకా విచిత్రం ఏంటంటే కావలి నియోజకవర్గంలో ఎవరికీ తమ ఆస్తి అమ్ముకునే హక్కు లేదంట. ఎవరైనా అమ్మాలి అనుకుంటే తక్కువ రేటుకి ఎమ్మెల్యేకే అమ్మాలి లేకపోతే వేధింపులు తప్పవు.

## కరుణాకర్ కుటుంబానికి లోకేష్ అండ!

వైసిపి నేతల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్ కుటుంబానికి యువనేత నారా లోకేష్ అండగా నిలిచారు. కరుణాకర్ కుటుంబానికి చెందిన ఆస్తులు తప్పుడా పెట్టుకొని వడ్డీకి డబ్బులిచ్చిన వారి వద్ద నుండి దస్తా వేజుల ను లోకేష్ విడిపించారు. కరుణాకర్ ఇంటి కాగితాలను ఆయన భార్యకు అప్పగించారు. వారి ఇద్దరి పిల్లల చదువుకి సహాయం చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

ఇక

క్రైం క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

నెల్లూరు జిల్లాలో పరిస్థితులు మరీ ఘోరంగా ఉన్నాయి. దళితులు,మైనార్టీలు,బీసీలు వైసిపినేతలు, పోలీసుల చేతిలో బలైపోతున్నారు.కావలిలో ఎంతో భవి ష్యత్తున్న దళితయువకుడు కరుణాకర్ వైసిపినేతల వేధిం

## వైసిపి నేతల వేధింపులవల్లే కరుణాకర్ ఆత్మహత్య

పులకు బలైపోయాడు. పథకప్రకారంగా వైసిపినేతల హత్యా ఊబి లో చెరుకూరికి తీసుకొని దేవలు పెంచుకున్నాడు. చెరువులో దేవలువట్టుకొని అమ్ముకోవడానికి వీలులేదని వైసిపి నేతలు కేతి రెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,సురేష్‌రెడ్డి అడ్డుకున్నారు. కరుణాకర్,అతని తల్లి వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి కాళ్లమొ క్కినా వదలలేదు.కులంపేరుతో దూషించారు.మూడేళ్లు వేధి ంచారు.దాదాపు20లక్షలు అప్పైయ్యింది.చివరికి వేధింపు లు తట్టుకోలేక కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడు.

దళితులను చంపినవారికి

# పదవులతో సత్కారం

దళితుల్ని చంపేవారికి వైసిపిలో పదవులు ఇస్తారు. నిందితుల్లో ఒకరైన కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్. వైసిపి నేతల వేధింపుల కారణంగా కరుణాకర్ కుటుంబం ఇప్పుడు వీధిన పడింది. కరుణాకర్ కి ఇద్దరు ఆడ పిల్లలు, భార్య, తల్లి కి అండ లేకుండా పోయింది. కరుణాకర్ హత్య కేసులో జగదీశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి ని అరెస్ట్ చేసి పోలీసులు చేతులు దులుపుకోవాలని చూస్తున్నారు. ఈ కేసులో అసలు నిందితుడు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. కరుణాకర్ ని వేధించిన జగదీశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి ఎమ్మెల్యే బినామీలే. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతోనే కరుణాకర్ ని వేధించారు.

# అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – అమరావతి) నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ముసునూరులో వైసిపి నేతల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెళ్తున్న సమయంలో దారిపొడవున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు నీరాజనాలు పలికారు. పార్టీనేతలు భారీఎత్తున లోకేష్ కాన్వాయ్ ను వాహనాలతో అనుసరించారు. ఐది సమయం కావడి దాటిస్తున్నా విసుకుండా లోకేష్ కు గజమాలలు వేస్తూ పూలుచల్లుతూ స్వాగతం పలికారు. తాడేపల్లిలోని నివాసం వద్ద నుంచి బయలుదేరిన లోకేష్ కు పెదకూరు అడ్డరోడ్డువద్ద గుంటూరు తూర్పు,పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు చెందిన కేడర్ ఎదురేగి స్వాగతం పలికింది. ఆ తర్వాత చిలకలూరిపేట ఎన్ ఆర్ టి సెంటర్లో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. తర్వాత బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలకు చెందిన నేతలు కేరింతలు కొడుతూ ఈలలు కొట్టారు. రోళ్లగుంట వద్ద లోకేష్ కి ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల టిడిపి నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద కొండపి నియోజకవర్గ నేతలు, కేడర్ లోకేష్ కు ఎదురేగి స్వాగతం పలికారు. అక్కడనుంచి తెట్టు జంక్షన్ వద్దకు చేరుకోగానే కందుకూరు నియోజకవర్గం టిడిపి నేతలు, కార్యకర్తలు పూలుచల్లి నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మద్దూరుపాడు వద్దకు చేరుకోగానే నెల్లూరు జిల్లా టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున ఎదురేగి ఘనస్వాగతం పలికారు. సాయంత్రం 6గంటల ప్రాంతంలో కావలి నియోజకవర్గం ముసునూరులో కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు లోకేష్ గ్రామానికి చేరుకున్నారు. తొలుత ఇంట్లోకి కార్యకర్తలకు ప్రవేశం లేదన్న పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తలకు నడుమ నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అధికార పార్టీ నేతలు అడుగడుగునా ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనం ప్రవాహంలా దారిపొడవున యువనేతకు ఎదురేగి నీరాజనాలు పలకడం గమనార్హం. ప్రకాశం జిల్లా రోళ్లగుంట వద్ద నారా లోకేశ్ రాక సందర్భంగా పెద్దఎత్తున చేరుకున్న కేడర్ ను అదుపుచేయడం వ్యక్తిగత భద్రతాసిబ్బందికి కష్టమైంది. లోకేష్ పర్యటనలకు రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు ప్రజలనుంచి వస్తున్న స్పందనతో అధికారపార్టీ నేతల్లో గుబులు మొదలైంది.

# నెల్లూరును నేరరాజధానిగా మార్చిన జగన్ రెడ్డి!

## కాకాణి అండతో నెల్లూరులో నేరాలు!

నెల్లూరు క్రైమ్ క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మారడానికి ప్రధాన కారణం ఐన్నర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలో అక్రమంగా దొంగతనం కేసు పెట్టి దళితుడు నారాయణ ను పోలీస్ స్టేషన్ లో కొట్టి చంపేసారు. కుటుంబసభ్యులను బెదిరించి భౌతిక కాయాన్ని పూడ్చిపెట్టకుండా అడ్డుకున్న పోలీసులు వైసిపి నేతల సహాయంతో దహనం చేసేసారు. ఈ మర్డర్ కి వైసిపి నేతలు కట్టిన రేటు లక్షన్నర. సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలంలో ఒక ఎస్సై వేధింపు, వెంటాడి ఇద్దరు మైనార్టీ సోదరులు షాజహాన్, ఉస్మాన్ లను చంపేసారు. ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంలో ఒక ఎస్సై గీత కార్మికుడు అన్నం వెంకయ్య, దివ్యాంగుడు తిరుపతిలను వేధించి చంపేసారు. సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలం వీరంపల్లి గ్రామంలో ఒక ఎస్సై రైతుని కొట్టి చంపేశారు. సర్వేపల్లి నియోజకవర్గం జె.వి పాలెం గ్రామంలో వైసిపి నాయకుడు దళితుడు పెంచలయ్య ని హత్య చేసాడు. ఈ కేసులో పోలీసులు కనీసం 302 సెక్షన్ పెట్టలేదు. సర్వేపల్లి నియోజకవర్గం, నాయుడు పాలెం లో వైసిపి కార్యకర్త వేధింపులు తట్టుకోలేక టీసీ యువతి చల్లా అరుణ ఆత్మహత్య చేసుకుంది. ఆత్మకూరు నియోజకవర్గం మినగల్లు గ్రామస్తుడు వెంగయ్య పై వైసిపి నేతలు దాడి చేసి హత్య చేసారు. టిడిపి నాయకులు నేషనల్ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి పోరాటంతోనే ఆ కుటుంబాలకు న్యాయం జరిగింది. పరిహారం, పెన్షన్, ఉద్యోగం, ఇంటి స్థలం, పిల్లల చదువుకు సాయం ఇలా అన్నీ మన నాయకులు పోరాడిన తరువాతే బాధితుల కుటుంబాలకు వచ్చా యి. నెల్లూరులో టిడిపి కార్యకర్త సునీత, వాసిరెడ్డి కృష్ణారావు దంపతులను అత్యంత దారుణంగా హత్య చేసారు. సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలంలో 14 ఏళ్ళ బాలికపై వైసిపి కార్యకర్త నాగరాజు యాసిడ్ పోసి గొంతు కోసారు.

## కండీషన్ బెయిల్ కాకాణి అరాచకాలు అనంతం!

కండీషనల్ బెయిల్ కాకాణి అరాచకాలు అన్నీ ఇన్నీ కావు.ఆయనకి ప్రాణం విలువ తెలియదు. మంత్రి అయిన మూడో రోజునే ఆయన అపార్ట్మెంట్ లో ఒక ముస్లిం యువకుడు చనిపోతే 3 లక్షల రేటు కట్టారు. ఆయన అక్రమాలకు సహకరించి, ప్రజల్ని వేధించే పోలీసులను కాపాడటంతో పాటు కావాల్సిన చోట పోస్టింగులు ఇప్పిస్తున్నాడు. నెల్లూరు లో 7గురు రైతులకు చెందిన 4 ఎకరాల 70 సెంట్ల భూమిని కాకాణి కబ్జా చేసారు. 6గురు రిటైర్డ్ ఉద్యోగస్తులకు చెందిన ప్లాట్స్ ని కబ్జా చేసారు. ఫోర్జరీ సంతకాల కేసు, కల్తీ మద్యం కేసులకు కాకాణి బ్రాండ్ అంబాసిడర్. ఉదయగిరి వెల్గొం మైనింగ్ అంతా కాకాణి అధ్వర్యంలోనే నడుస్తుంది. ఎన్నికల ముందు రాయి లేస్తే శవం లేస్తుంది అన్న కాకాణి ఇప్పుడు కొండనే లేపేసారు. కొండని మింగిన అనకొండ కాకాణి.

### దళితులపై దాడులు ఆపకపోతే
## రాష్ట్రవ్యాప్త ఉద్యమం

దళితులపై దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తాం. బాధిత కుటుంబాలకు న్యాయం చెయ్యాలి. దళితులను హత్య చేసిన వైసిపి నేతల్ని కఠినంగా శిక్షించాలి. త్వరలోనే నెల్లూరు జిల్లా లో నాయకులంతా బాధిత కుటుంబాలను పరామర్శించడానికి పాదయాత్ర చేస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారులకు శిక్ష తప్పదు. ఇండియన్ పీనల్ కోడ్ అమలు చెయ్యండి...జగన్ పీనల్ కోడ్ అమలు చేస్తే ఇబ్బందులు తప్పవని లోకేష్ హెచ్చరించారు.

# యువనేతకు బ్రహ్మరథం




























## కరుణాకర్ కుటుంబానికి అండగా

# యువనేత







జాతీయం
NATIONAL NEWS

## దేశప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడమే
# భారత్ జోడో యాత్ర లక్ష్యం




చెన్నై: దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడమే 'భారత్ జోడో యాత్ర' లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కన్యాకుమారిలో బుధవారం సాయంత్రం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ రాహుల్ గాంధీ చేతికి త్రివర్ణపతాకాన్ని అందించడంతో ఆయన యాత్ర ప్రారంభించారు. కన్యాకుమారిలోని గాంధీ మండపం నుంచి బీచ్ రోడ్డు వరకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గాంధీ మండపం వద్ద ఏర్పాటు చేసిన సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఇది చారిత్రక యాత్రగా పేర్కొన్నారు. లక్షలాది మంది కార్యకర్తల కోరిక మేరకే ఈ యాత్ర ప్రారంభించినట్లు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైనా ఏదో లోటుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. జాతీయ జెండా అంటే కేవలం మూడు రంగులు కాదని, అన్ని రాష్ట్రాల సమైక్యతకు ఇది చిహ్నమని, ప్రతి భారతీయుడి స్ఫూర్తికి ఇది ప్రతీక అని వివరించారు. దేశంలోని రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులపై బీజేపీ ప్రభుత్వం క్రమపద్ధతిలో దాడులు చేస్తోందని మండిపడ్డారు. కొంతమంది పెద్ద వ్యాపారులు నేడు మొత్తం భారతదేశాన్ని నియంత్రిస్తున్నారని, వారి మద్దతు లేకుండా ప్రధాని ఒక్కరోజు కూడా ఉండలేరని విమర్శించారు. నేడు దేశం అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని చెప్పారు. దేశం విపత్తు దిశగా పయనిస్తోందన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీని ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెట్టవచ్చని బీజేపీ భావిస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీని చూసి ఒక్క ప్రతిపక్ష నేత కూడా భయపడరన్నారు. ప్రజలను మత ప్రాతిపదికన విభజించవచ్చు గానీ, దేశాన్ని విభజించలేరని స్పష్టం చేశారు. ప్రతి మీడియా సంస్థ బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడులకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలోని దక్షిణాది కొనకు వచ్చి, అందమైన ఈ ప్రదేశం నుంచి 'భారత్ జోడో యాత్ర'ను ప్రారంభించడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. సభలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్ తదితరులు ప్రసంగించారు.

### శ్రీపెరంబుదూర్‌లో రాజీవ్ గాంధీకి నివాళి



అంతకు ముందు ఉదయం రాహుల్ గాంధీ శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ తన తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్మారక చిహ్నానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కన్యాకుమారి చేరుకున్నారు.

భారత్ జోడో యాత్రలో 119 మంది పాల్గొన్నారు. తమిళనాడులోని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజులపాటు 3,570 కిలోమీటర్ల మేర 12 రాష్ట్రాలలో నుంచి ఈ యాత్ర కొనసాగుతుంది. కన్యాకుమారి నుంచి తిరువనంతపురం, కొచ్చి, నీలంబూర్, మైసూరు, బళ్లారి, రాయచూర్, వికారాబాద్, నాందేడ్, జల్గావ్, ఇండోర్, కోట, దౌసా, అల్వార్, బులంద్‌షహర్, ఢిల్లీ, అంబాలా, పఠాన్‌కోట్, జమ్మూ వరకు కొనసాగి శ్రీనగర్‌లో ముగుస్తుంది.

భారతదేశ రాజకీయ చరిత్రలో ఈయాత్ర ఓ గొప్ప మలుపుగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణిస్తోంది.

ట్రక్కులపై అమర్చిన 60 కంటైనర్లలో ప్రయాణికులు నిద్రిస్తారు. ఒక్కో కంటైనర్‌లో 12 మంది మంది వరకు నిద్రించే అవకాశం ఉంటుంది. భద్రతా కారణాల రీత్యా రాహుల్ గాంధీకి ఒక ప్రత్యేక కంటైనర్ ఉంటుంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీని ఎదుర్కోవడానికి పార్టీని మరింత పటిష్టం చేయడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఈ యాత్రను చాలా మంది భావిస్తున్నారు.

### సోనియా గాంధీ లేఖ

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఒక లేఖ రాశారు. దేశ రాజకీయాలలో ఈ యాత్రను ఒక పరివర్తన ఘట్టమంగా ఆమె పేర్కొన్నారు. చారిత్రక నేపథ్యం కలిగిన కాంగ్రెస్‌కు ఇది చాలా ప్రత్యేకమైన సందర్భం అన్నారు.

# థర్డ్ ఫ్రంట్ కాదు.. ప్రధాన ఫ్రంట్

## బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్



న్యూఢిల్లీ: ప్రతిపక్షాలు ఐక్యంగా ఒక ప్రధాన ఫ్రంట్‌ను నిర్మిస్తామని, అది మూడవ ఫ్రంట్ కాదని, అదే ప్రధాన ఫ్రంట్ అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఏకం చేయడమే లక్ష్యంగా నితీశ్‌కుమార్ ఢిల్లీలో మూడు రోజుల నుంచి పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రతిరోజూ ఆయన వివిధ పార్టీలకు చెందిన నేతలను కలుస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు ఉదయం ఆయన బీహార్‌లో మిత్రపక్షంగా ఉన్న సీపీఐఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యను కలిశారు. తరువాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అధినేత శరద్‌పవార్‌ను కలిశారు. వారిద్దరూ దాదాపు 30 నిమిషాల పాటు చర్చించారు. అనంతరం నితీశ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. బీజేపీ దేశాన్ని కైవసం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. విపక్షాలన్నీ కలిసి ఎన్నికల్లో పోరాడితేనే విజయం సాధిస్తామన్నారు. అందుకోసమే దేశంలోని ప్రతిపక్ష నేతలను కలుస్తున్నట్లు చెప్పారు. ఎన్డీఏలో లేని పార్టీలను ఏకం చేయాలని తాను, శరద్‌పవార్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా పార్టీలు ఏకం కావాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ కూటమికి నాయకుడు ఎవరన్న విషయాన్ని భవిష్యత్తులో నిర్ణయిస్తామని చెప్పారు.

కాగా, ఇప్పటికే నితీశ్‌కుమార్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, జనతాదళ్ సెక్యులర్ అధినేత హెచ్‌డీ కుమారస్వామి, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ నేత ఓం ప్రకాశ్ చౌతాలా, సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్‌లను కలిశారు.




# 2024 ఎన్నికల్లో పోటీచేయను

**అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్**

వాషింగ్టన్ : 2024లో అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయబోనని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ చెప్పారు. 2008 మరియు 2016లో విఫలమైన తాను మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేయబోనని అన్నారు. శ్రీమతి క్లింటన్ ఒక న్యూస్ ఛానెల్‌లో మాట్లాడుతూ ఆ నాయకురాలు మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేస్తారా అని యాంకర్ ఆమెను అడిగారు. "నేను పోటీ చేయడం లేదు కానీ మన ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని గౌరవించే మన సంస్థలను సమర్థించే రాష్ట్రపతిని ఎన్నుకోవడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను" అని ఆమె పేర్కొన్నారు. "డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పోటీ చేస్తే ఎలా ఉంటుంది?" అని యాంకర్ హిల్లరీ క్లింటన్‌ను ప్రశ్నించినపుడు ట్రంప్ ఈసారి అందుకు సరిపోలని అన్నారు.

2016 అధ్యక్ష ఎన్నికల్లో హిల్లరీ క్లింటన్ డొనాల్డ్ ట్రంప్ చేతిలో ఓడిపోయారు. 2016 ఎన్నికలు హిల్లరీ క్లింటన్ బరాక్ ఒబామా పరిపాలనలో విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పుడు ఆమెకు ప్రైవేట్ ఇమెయిల్ సర్వర్ ఉందని వెల్లడి కావడంతో కుంభకోణంలో చిక్కుకోగా, ఎఫ్ బిఐ సుదీర్ఘంగా విచారణ జరిపింది. డోనాల్డ్ ట్రంప్ 2024లో అధ్యక్ష పదవికి మరో పోటీకి సిద్ధమవుతున్నారు. తిరిగి ఆయన పోటీ చేస్తే ప్రస్తుత అధ్యక్షుడు బిడెన్‌కు తాను మద్దతు ఇస్తానని శ్రీమతి క్లింటన్ చెప్పారు.

**అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధిగా**

# వేదాంత పటేల్!

- భారతీయ అమెరికన్ అరుదైన ఘనత
- యుఎస్ స్టేట్ డిపార్ట్ మెంట్ రోజువారి ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించనున్న మొదటి భారతీయ అమెరికన్‌గా వేదాంత్ పటేల్



వాషింగ్టన్ డీసీ: కాలిఫోర్నియాకు చెందిన 33 ఏళ్ల వేదాంత్ పటేల్ అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఫాగీ బాటమ్ ప్రధాన కార్యాలయంలో రోజువారి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే మొదటి భారతీయుడుగా రికార్డు సృష్టించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ప్రిన్సిపల్ డిప్యూటీ స్పోక్స్ పర్సన్ గా ఉన్న వేదాంత్ పటేల్ ఈ ఘనత సాధించారు. అత్యంత స్పష్టమైన కమ్యూనికేషన్ నైపుణ్యంతో మంగళవారం మొదటి సమావేశం నిర్వహించారని వేదాంత్ సహచరులు చెప్పారు.

విదేశాంగ శాఖకు చెందిన ఫాగీ బాటమ్ ప్రధాన కార్యాలయంలో ఒక భారతీయుడైన పటేల్ అమెరికా విదేశాంగ విధానాలపై మీడియా ముందు అమెరికాకు ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. ఉక్రెయిన్‌పై రష్యా దాడి, ఇరాన్ అణు ఒప్పందానికి సంబంధించిన ఉమ్మడి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక, ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి లిజ్ ట్రస్ వంటి అంశాలను మీడియాకు వివరించారు. వేదాంత్ పటేల్ పోడియం ముందు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాడు.

వేదాంత్ కు హృదయపూర్వక అభినందనలు అంటూ వైట్ హౌస్ సీనియర్ అసోసియేట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మాట్ హిల్ ట్వీట్ చేశారు. ప్రపంచ వేదికపై అమెరికాకు ప్రాతినిధ్యం వహించడం చాలా పెద్ద బాధ్యత. వేదాంత్ దానిని అత్యంత నైపుణ్యంతో నిర్వహించాడని హిల్ చెప్పారు. పోడియంపై నా స్నేహితుడు వేదాంత్ ను చూడటం చాలా గొప్పగా ఉందని వైట్ హౌస్ మాజీ డిప్యూటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పిలి టోబర్ అన్నారు.

గుజరాత్‌లో జన్మించిన పటేల్, రివర్‌సైడ్‌లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ పొందారు. గతంలో వైట్‌హౌస్‌లో ప్రెసిడెంట్ బైడెన్‌కి అసిస్టెంట్ ప్రెస్ సెక్రటరీగా పనిచేశారు. దీనికి ముందు ప్రెసిడెంట్ ఇనగురల్ కమిటీలో బైడెన్-హారిస్ లకు ప్రతినిధిగా పనిచేశారు. సాధారణ ఎన్నికల సమయంలో బైడెన్ ప్రచారంలో కమ్యూనికేషన్ బాధ్యతలను కూడా నిర్వహించారు.

అంతేకాకుండా అమెరికన్ కాంగ్రెస్ సభ్యురాలైన ప్రమీలా జయపాల్ కు, మైక్ హోండాకు కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు. పటేల్ సూపర్ టాలెంటెడ్ కావడం వల్లనే ఆయనకు చిన్న అసైన్‌మెంట్‌లు ఇచ్చేవాళ్లం కాదని నాటి వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ గా పనిచేసిన జెన్ సాకీ వినోదంతో అన్నారు. వేదాంత్ గతంలో వ్యక్తిగతంగా ఆమెకు చేసిన సహాయాన్ని గుర్తుచేసుకుంటూ... వేదాంత్ ఒక అందమైన, మేధావంతమైన రచయిత. అతను వైట్ రిపోర్టర్ కాగలడో లేదో నాకు తెలియదు. కానీ, అతనికి అమెరికా ప్రభుత్వంలో ముందు ముందు అనేక మంచి అవకాశాలు వస్తాయని నేను భావిస్తున్నాను అని అన్నారు.

# ఐరోపాదేశాల ఆరోపణలు అర్థరహితం

- మరమ్మతుల వల్లే గ్యాస్ సరఫరా నిలిపివేత
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



మాస్కో: గ్యాస్ ఇంధనాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారన్న యూరోపియన్ యూనియన్ ఆరోపణలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఖండించారు. ఐరోపాకు పైప్ లైన్ ద్వారా సహజవాయువు పంపిణీని నిలిపివేసిన తర్వాత పసిఫిక్ పోర్ట్ సిటీ వ్లాడివోస్టాక్‌లోని తూర్పు ఆర్థిక ఫోరమ్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈయు ఆరోపణలపై పుతిన్ స్పందిస్తూ "రష్యా గ్యాస్ ఇంధనాన్ని ఆయుధంగా ఉపయోగిస్తుందని వారు అంటున్నారు. ఇది అర్థంలేని ఆరోపణ... మేము ఏ ఆయుధాలకోసం ఉపయోగిస్తాము? అందుబాటులో ఉన్న ఇంధనాన్ని ఆయా దేశాల అభ్యర్థనల మేరకు సరఫరా చేస్తామని పుతిన్ తెలిపారు. మూడురోజుల నిర్వహణ తర్వాత వారాంతంలో తిరిగి తెరవాల్సిన నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ మరమ్మతుల కోసం మూసివేసినట్లు రష్యన్ గ్యాస్ దిగ్గజం గాజ్‌ప్రోమ్ శుక్రవారం తెలిపింది. కెనడాలో మరమ్మత్తుల్లో ఉన్న సిమెన్స్ టర్బైన్ తిరిగి రావడాన్ని ఆంక్షలు నిరోధించాయని క్రెమ్లిన్ పేర్కొంది. "టర్బైన్ ఇవ్వండి, మేము రేపటినుండి నార్డ్ స్ట్రీమ్ నుండి గ్యాస్ సరఫరా ప్రారంభిస్తాం" అని పుతిన్ చెప్పారు.

రష్యా సహజ వాయువుపై ధరల పరిమితిని పెంచే అవకాశం గురించి పుతిన్ మాట్లాడుతూ "ఇది మరొక మూర్ఖమైన ఆలోచన... ప్రస్తుతం ఉన్న స్థితిలో సహజవాయువుకు మార్కెట్ లేకపోతే ఒప్పందాలను ఉల్లంఘించడమే పరిష్కారం" అని అన్నారు. ఐరోపా దేశాలు తమ సొంత ప్రయోజనాలను వదులుకోవాలనుకుంటే అది వారి ఇష్టం" అని పేర్కొన్న పుతిన్ ... రష్యా ఏ దేశానికైనా సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

ఉక్రెయిన్‌పై క్రెమ్లిన్ దాడి నేపథ్యంలో ఆర్థిక ఆంక్షలు విధించిన తరువాత రష్యా వివిధ యూరోపియన్ దేశాలకు సహజవాయువు సరఫరాలను నిలిపివేయడంతో ధరలు పెరిగాయి. మాస్కో ఇంధనాన్ని బ్లాక్‌మెయిల్‌కు ఉపయోగిస్తోందని ఈయూ ఆరోపించింది.

# జగన్‌రెడ్డి అసమర్థతవల్లే పోలవరం పనుల్లో జాప్యం

- చంద్రబాబు హయాంలో 71 శాతం పనులు పూర్తి
- దానిని పూర్తి చేయడం ఈ సీఎం, మంత్రుల వల్ల అవుతుందా?
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



అమరావతి: జగన్‌రెడ్డి అసమర్థ పాలన, అసంబద్ధ నిర్ణయాల వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. గతంలో జగన్ రెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలే నేడు పోలవరం ప్రాజెక్టుకి శాపంగా మారాయి. ఏ పాలకులకైనా, ప్రభు త్వానికైనా రాష్ట్ర శ్రేయస్సు ముఖ్యం. జగన్‌రెడ్డి మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు చేస్తూ పోలవరం ప్రాజెక్ట్ బాధ్యతలను విస్మరించారు. చంద్రబాబు హయాంలో పోలవరానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. పనులు త్వరితగతిన ముందుకు సాగేలా కృషిచేశారు. 2014-19 మధ్యకాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు ప్రాజెక్ట్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ 71 శాతం పనులను పూర్తిచేశారు. డయా ఫ్రం వాల్ నిర్మా ణం కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకొచ్చారు. కాఫర్ డ్యాం నిర్మాణ పనులను వేగవంతం చేశారు. రూ.7వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు పెట్టారు.

**పోలవరం ప్రాజెక్ట్‌పై జగన్‌రెడ్డి నిర్లక్ష్యం**

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజె క్ట్‌పై నిర్లక్ష్య ధోరణిని అవలంబించి పనులు కుంటుప డేలా వ్యవహరించారు. విధ్వేషం, విధ్వంసమే ఆజెండా ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్ట్ పను లు ఒక్క శాతం కూడ ముందుకు సాగని పరిస్థితి. నిర్మాణ సంస్థని మార్చొద్దని పీపీఏ హెచ్చరించినా జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం, తన బంధువులకు కట్ట బెట్టడం కోసం ఏజెన్సీని మార్చారు. దీని వల్ల ప్రాజెక్ట్ పనుల్లో జాప్యం జరుగుతోంది. ఏజెన్సీని మార్చడం వలన 2019జూన్ నుండి 2020 జూన్ వరకు దాదా పు 14 నెలలు పనులు ఆగిపోయాయి. పనులు నిలిపి వేయడంతో వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రాజెక్ట్ ఎప్ప టికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. స్వార్థంతో తన కుటుంబంపై ఉన్న కేసులను తప్పిం చుకోవడానికి, తన నాయకులు చేసే తప్పులను సమ ర్థించుకోవడానికి కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేస్తు న్నారు. పోలవరానికి నిధులు, అనుమతులు గురించి కేంద్రంపై ఒత్తిడి తేవడంలేదు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న మూడున్నరేళ్లలో రూ.2వేల కోట్లను కూడ ప్రాజె క్ట్‌కి వినియోగించలేదు. నీతి ఆయోగ్ సూచనల మేరకు పీపీఏ నియమించిన ఐఐటీ కమిటీ పోలవరం ప్రాజెక్ట్ పనుల జాప్యం కావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరి, నిర్ణయాలే కారణం అని తేల్చి చెప్పింది.

గతంలో ప్రతిపక్షంగా ఉన్న జగన్‌రెడ్డి పోలవరం విషయంలో చంద్రబాబుపై ఎన్నో అసత్య ఆరోపణలు చేశారు. రూ.54వేల కోట్లతో పోలవరం ప్రాజెక్ట్ సవ రించిన నివేదికను పంపిస్తే దోపిడీ కోసమే ఆ నివేదిక అని ఆరోపించారు. మూడున్నరేళ్లలో పోలవరం నిర్వా సితులకు జగన్‌రెడ్డి చేసిందేమిటో చెప్పాలి. తండ్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో తీసుకున్న పొలా లకు అదనంగా రూ.5లక్షలు ఇస్తామని పాదయాత్ర సమయంలో జగన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అది హామీ గానే మిగిలిపోయింది. రూ.10లక్షలకు పైగా ఆర్థిక సాయం పెంచి ఇస్తామని చెప్పి చేయలేక పోయారు. పోలవరం భూ సేకరణలో వైసీపీ నాయకులు, కార్య కర్తలు వందల కోట్లు దోపిడీ చేశారు.

**తేదీలు మార్చుకుంటూ వచ్చిన అనిల్ కుమార్**

గతంలో అనిల్‌కుమార్ యాదవ్ జలవనరుల శాఖ మంత్రిగా ఉన్నసమయంలో 2021 ఏప్రిల్, 2021 డిసెంబర్,2022 ఏప్రిల్ నాటికి పోలవరం పనులు పూర్తి అవుతాయని తేదీలు మార్చి చెప్పు కుంటు వచ్చారు. ప్రస్తుత మంత్రి అంబటి రాంబా బు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేకున్నారు.వైసీపీ మంత్రుల మాటలను గమనిస్తే..వారికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాధాన్యం కాదన్న విషయం స్పష్టమవు తుంది. కాఫర్ డ్యాం, డయా ఫ్రం వాల్ దెబ్బ తిన డానికి కారణం ఈ ప్రభుత్వమే. జగన్‌రెడ్డికి నిజం గా చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్ట్ పనులు పూర్తి అయి ఉండేవి. తమ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి టీడీపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అన్న మయ్య ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోయి అక్కడి గ్రామ లు విధ్వంసమయ్యాయి. నష్టపోయిన రైతు తన కుమార్తెను తీసుకొని ముఖ్యమంత్రిని కలవా డానికి ఎంత ప్రయత్నించినా కలవలేకపోయారు. పులిచింతల గేటు, గుండ్లకమ్మ ఏరుగేటు, పోతి రెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గేటు కొట్టుకుపోవ డం తో నీరంతా వృథాగా పోయింది. ప్రాజెక్ట్‌లకి ఒక గేటును కూడా పెట్టలేని మంత్రులు, ముఖ్య మంత్రి పోలవర ప్రాజెక్ట్‌ని పూర్తిచేయగలరా అని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రశ్నించారు.

# గాంధీపై హత్యాయత్నంచేస్తే ఏమిటీ నిర్లక్ష్యం?

- రేపు మీ ఇళ్లపైకి రారన్న గ్యారంటీ ఉందా?
- అప్పుడు కూడా ఇలాగే చూస్తూ ఉంటారా?
- కేడర్‌కు మనోధైర్యం కలిగించాల్సిన బాధ్యతలేదా?

కృష్ణాజిల్లా నేతలపై విరుచుకుపడిన చంద్రబాబు

అమరావతి: విజయవాడలో పార్టీ సీనియర్ నేత చెన్నుపాటి గాంధీపై వైసీపీ మూకలు దాడిచేస్తే సీనియర్ నేతలంతా నిర్లక్ష్యం వహించారు...ఈరోజు గాంధీకి జరిగిందే రేపు మీకు జరగొచ్చు... ఇలా ఉంటే రేపు మీకోసం ఎవరైనా వస్తారా... ఏమిటీ నిర్లక్ష్యం? పార్టీ కేడర్ కు మనోధైర్యం కలిగించాల్సిన బాధ్యత సీనియర్ నేతలుగా మీపై లేదా అని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కృష్ణా జిల్లా నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల నేతలు, పార్లమెంటు పార్టీ అధ్యక్షులతో చంద్రబాబునాయుడు బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. చెన్నుపాటి గాంధీ పై దాడి ఘటనపై నేతలు సరిగా స్పందించలేదని చంద్ర బాబునాయుడు తీవ్రఅసంతృప్తి,ఆగ్రహం వ్యక్తం చేశారు.. సంఘటన జరిగిన వెంటనే నేతలంతా ఎం దుకు ఎందుకు వెళ్లలేదని నిలదీశారు. ఇటీవల గుడి వాడలో మాజీమంత్రి కొడాలి నాని మహిళలపై అను చిత వ్యాఖ్యలు చేసినపుడు కూడా నిమ్మకు నీరెత్తిన ట్లుగా ఉండిపోయారని అన్నారు. పలు ఘటనల్లో జిల్లా నేతల నుండి తగినంత స్పందన ఉండటం లేదన్నారు. తాజా పరిస్థితులను గమనిస్తే నాయకుల మధ్య సమన్వయం లోపించినట్లుగా కన్పిస్తోందని అన్నారు. భవిష్యత్తులో పద్ధతి మార్చుకోకుండా ఇలాగే ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విదేశాల్లో ఉన్నందున దేవినేని ఉమ, ఢిల్లీలో ఉండ టంతో ఎంపి కేశినేని నాని, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమ ఈ సమావేశానికి హాజరుకాలేక పోయారు.



# డిస్కంలను టోల్ ట్యాక్స్ కేంద్రాలుగా మారుస్తున్న జగన్‌రెడ్డి

- ప్రజల రక్తం తాగుతున్న జగనన్న విద్యుత్ భారాల పథకం
- మూడున్నరేళ్లలో మోపిన భారం రూ.20.548 కోట్లు
- నిరంతరం కొనసాగుతున్న బాదుడే బాదుడు
- విద్యుత్‌శాఖ మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు



విశాఖపట్నం: వైసీపీ ప్రభుత్వం డిస్కంలను టోల్ ట్యాక్స్ కేంద్రాలుగా మార్చి ప్రజల రక్తం త్రాగుతోందని విద్యుత్ శాఖ మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలపైన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని జగన్‌రెడ్డి నిర్విరామంగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఆయన బాదుడికి రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. జగన్‌రెడ్డి తన అసమర్థతకు, చేతగానితనానికి ప్రజలు బలవ్వాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్కంలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా డిస్కంలు నష్టాల్లో ఉన్నాయంటూ ఏపీఈఆర్‌సీ ట్రూ అప్ ఛార్జీల వసూలుకు అనుమతి ఇవ్వడం చేతగానితనానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. విద్యుత్ అవసరం ఎంత ఉంటుందో ఏడాది ముందే ఇతర రాష్ట్రాలు గుర్తించి డిమాండ్‌కు అనుగుణంగా ప్లాంట్లు నిర్మించుకోవడం, ఒప్పందాలు చేసుకోవడం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏరోజుకారోజు అవసరాలకు బహిరంగ మార్కెట్‌లో అత్యధిక ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ డిమాండ్‌ను విశ్లేషించే అనుభవం కలిగిన నిపుణులు, సాంకేతిక పరిజ్ఞాన అందుబాటులో ఉంచే ప్రభుత్వం ఎందుకు వినియోగించుకోవడం లేదని అడిగారు. 2014-19 కాలం లో వినియోగించిన విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల వసూ ల పేరుతో ప్రజల రక్తం త్రాగుతున్నారన్నారు.

**డిస్కంలకు పేరుకుపోయిన ప్రభుత్వ బకాయిలు**

జగన్ సర్కార్ డిస్కంలకు చెల్లించవలసిన సబ్సిడీ బకాయిలు రూ.15,474 కోట్లని, వివిధ ప్రభుత్వ శాఖలు విద్యుత్ వాడుకున్నందుకు 30.09.2021 వరకు చెల్లించవలసిన బకాయిలు రూ.9,783 కోట్లని వివరించారు. ఈ బకాయిలు చెల్లించకుండా ప్రజలను బలిపెడుతున్నారని ధ్వజమెత్తారు. మొత్తంగా ప్రభుత్వం గత సెప్టెంబర్ నాటికి రూ. 25,257 కోట్లు డిస్కంలకు ఎగనామం పెట్టిందన్నారు. హైకోర్టుకు మేలో ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్ లో రాష్ట్రంలోని డిస్కంలు దివాల తీసినట్లు పేర్కొన్నట్లు తెలిపారు. రూ.38,836 కోట్లు అప్పుల ఊబిలో డిస్కంలు కూరుకుపోయాయని జగన్ సర్కార్ నిస్సిగ్గుగా ఒప్పుకుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు రూ.13,011 కోట్లు బాకీపడిన విషయాన్ని కూడా అఫిడవిట్ లో రాసుకున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం ఏపీ జెన్ కో ను రెడ్ కేటగిరిలో పెట్టడంతో రాష్ట్రం పరువుపోయిందన్నారు. డిస్కంలు ముందు జగన్ రెడ్డి ముక్కు పిండి బాకీలు వసూలు చేయాలని సలహా ఇచ్చారు. డిస్కంల పేరుతో జగన్ రెడ్డి తీసుకున్న రూ. 38,836 కోట్లు ఎవరికి దోచిపెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. జెన్కోలకు ఉన్న రూ.13 వేల కోట్ల బాకీ ఎప్పుడు కడతారో చెప్పాలన్నారు. విద్యుత్ ఛార్జీల పేరుతో ఒక్క పైసా కూడా ప్రజల నుంచి వసూలు చేసే అర్హత జగన్ రెడ్డికి లేదని కిమిడి కళావెంకట్రావు స్పష్టం చేశారు.

# మాధవ్ డర్టీ పిక్చరుపై వైసీపీ డర్టీ పాలిటిక్స్

- మాధవ్‌ను సస్పెండ్ చేయాలి
- న్యూడ్ వీడియోపై సీబీఐ విచారణకు ఆదేశించాలి
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్



రాయదుర్గం: హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ డర్టీ పిక్చర్ ఉదంతంలో నిజాలు నిగ్గు తేల్చకుండా జగన్ ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. రాయదుర్గంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంపీ మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపినట్లు చెప్పారు. బాధ్యయుతమైన ఎంపీ పదవిలో ఉన్న మాధవ్ అసహ్యకరమైన న్యూడ్ వీడియోతో పట్టుబడితే పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. నైతిక బాధ్యత వహించాలన్న ఆలోచన ఉంటే వెంటనే పార్లమెంట్ సభ్యత్వానికి మాధవ్ రాజీనామా చేయాలన్నారు. న్యూడ్ వీడియోలో ఉన్నది గోరంట్ల మాధవా? కాదా? అన్న దానిపై ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. స్వయంగా జిల్లా ఎస్పీ ఫక్కీరప్పతో వైసీపీ సర్కార్ తప్పుడు స్టేట్‌మెంట్ ఇప్పించిందని మండిపడ్డారు. నెల రోజుల తరువాత తీరిగ్గా ఎంపీ మాధవ్ సీ.ఐ.డీకి ఫిర్యాదు చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, హోం మంత్రి వనిత మాధవ్ న్యూడ్ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిరామని మీడియా ముందు చెప్పారని, ఇంత వరకు ఎందుకు నివేదికను బయటపెట్టలేదని అడిగారు. మాధవ్ డర్టీ పిక్చరును పరిశీలించిన అమెరికాలోని ప్రైవేట్ ఫోరెన్సిక్ నిపుణులు ఆ న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపీ మాధవ్ అని స్పష్టంగా తేల్చిచెప్పినట్లు తెలిపారు. మాధవ్ తన న్యూడ్ వీడియోపై సీ.ఐ.డీ కి ఫిర్యాదు చేయక ముందే సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్ ఎందుకు మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చారని ప్రశ్నించారు. న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపీ గోరంట్ల మాధవ్ కాదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు చెప్పడంలేదని అడిగారు. పచ్చి నిజాన్ని దాచి, నగ్న సత్యాన్ని సమాధి చేసి, ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం వైసీపీ సర్కార్ చేస్తోందని దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి పెట్టే అక్రమ కేసులకు, ఉడత ఊపులకు తెలుగుదేశం పార్టీ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంపీ మాధవ్‌ను సస్పెండ్ చేసి, న్యూడ్ వీడియో సంఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.



# వెస్ట్ లండన్‌లో మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు

లండన్: నటసింహ బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలను వెస్ట్ లండన్‌లోని హౌన్స్‌లో కౌన్సిల్‌లో నందమూరి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. తాత, తండ్రుల నటవారసుడిగా మోక్షజ్ఞ వెండితెరపైకి రావాలని అభిమానులు ఆకాంక్షించారు. లండన్ టీడీపీ క్రియాశీల సభ్యులు కోరం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో తెలుగుయువత నాయకులు ముళకలపల్లి నరేంద్ర, విజయ్ పచ్చ వ, ఇంటూరి దీపక్, భరత్ కనకంపాటి, బొగ్గ వరప్ప సందీప్, ప్రీతి,బిందు,నందిని, సుజీత్,ప్రసీత్, మోహిత్, రాస్య తదితరులు పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డిని సొంత నియోజకవర్గ ప్రజలే నమ్మడం లేదు



- పులివెందులలో వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక

పులివెందుల: జగన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని, జగన్‌రెడ్డి మోసాన్ని సొంత జిల్లా ప్రజలే ధిక్కరించుకుంటున్నారని, పులివెందుల ప్రజలే జగన్ పాలన పట్ల పూర్తి వ్యతిరేకత చూపిస్తున్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం వేంపల్లి మండలం కుమ్మరంపల్లికి పలువురు వైసీపీ కార్యకర్తలు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల్ని పీక్కుతినడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

- నరసన్నపేటలో బాదుడే బాదుడు

నరసన్నపేట: వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, పెరిగిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు, నిత్యావసరాల పెంపుతో పాటు చిత్రమైన పన్నులతో ప్రజల్ని పీక్కుతింటున్నారని, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం బాదుడే - బాదుడు కార్యక్రమంలో భాగంగా కామేశ్వరిపేట, కొత్తపోలవలస పంచాయితీలో కొల్లావానిపేట, అల్లావానిపేట, కొత్తపోలవలస, నర్సింగ్నాయుడుపేట, పాలకొండపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు చిమ్మ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బైరి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆరవ చంద్రశేఖర్, సీనియర్



నాయకులు ప్రసాద్ బాబు, పట్ట ప్రభాకర్‌రావు, నారాయణనాయుడు, కొల్ల ఈశ్వర్‌రావు, కోట వెంకటరమణ, జల్లు అప్పారావు, శ్రీరాములు, సాక్షి గోపాల్, దేవ, తెలుగు యువత, రావాడ క్రిష్ణ, తంగి శరేశ్వర్‌రావు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులను మోసగించిన జగన్‌రెడ్డి మోసగాళ్లకే మోసగాడు



అనకాపల్లి: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులను నిలువునా ముంచేశారని, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జగన్‌రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు వారం రోజుల్లోనే సి.పి.ఎస్ రద్దు చేసి తీరతానని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదని జగదీష్ నిలదీశారు. స్వచ్ఛమైన పరిపాలన ఇస్తాను నాది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పి ఉద్యోగస్తులను నరకయాతనకు గురిచేస్తున్నారని అన్నారు. కనీసం ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడానికి నిరసన సభని నిర్వహించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పోలీసుల చేత సిపిఎస్ ఉద్యమాన్ని అణిచివేయడానికి అనేక కుతంత్రాలు కుయుక్తులు దుర్మార్గాలు నియంతృత్వ ధోరణిలో అవలంబించి ఒకట్రో తారీఖున జరప తలపెట్టిన ఉద్యోగుల నిరసన సభను పోలీసుల చేత అణిచివేయడం నియంతృత్వ పోకడే అని జగదీష్ అన్నారు. బస్సులో, ట్రైన్లో, వ్యాన్లలోలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడ్ని మీరు ఉపాధ్యాయులా అని ప్రతి ఒక్కరిని కూడా నిర్బంధ పూరితంగా దుర్మార్గమైన చర్యలతో పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జగదీష్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న జగన్‌రెడ్డి దోపిడీ : ఎరిక్షన్‌బాబు




పుల్లలచెరువు/యర్రగొండపాలెం: మూడున్నరేళ్ల నుంచి రాష్ట్ర ప్రజలపై.. జగన్‌రెడ్డి బాదుడే బాదుడు కొనసాగిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్, ఇలా అన్ని విషయాల్లోనూ బాదుడే బాదుడు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. దోర్నాలలో ప్రచార రథంతో దోర్నాల పట్టణంలోని ఏబీఎంపాలెంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఉపాధి, ఆదాయం లేవు.. మూడేళ్లలో 3 రెట్లు పెరిగిన ధరలు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్



పొన్నూరు: జగన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో ప్రజలకు ఉపాధి, ఆదాయం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పొన్నూరు పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్ చెప్పారు. టీడీపీ పొన్నూరు మండల అధ్యక్షులు బండ్లమూడి బాబురావు నాయకత్వంలో జడవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చిక్కిలి జేమ్స్ ఆధ్వర్యంలో బుధవారం 'జగన్ మోహన్ రెడ్డి బాదుడే బాదుడు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గ్రామంలో టీడీపీ హయాంలో మాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత శాసన సభ్యులు శిలాఫలకాలు వేసుకోవడం తప్ప ఒక్క గుంట రోడ్డు కూడా వేయలేదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇచ్చి జీవితంలో మొదటి సారి చెత్త పన్ను కడుతున్నామని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని చెప్పారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్ల మీదకు వచ్చి నిలిచిందన్నారు. సీనియర్ నాయకులు మారాల వెంకటేశ్వరావు, తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బోరు రామారావు, పొన్నూరు పట్టణ అధ్యక్షుడు పఠాన్ అన్వర్ ఖాన్, మోపర్తి స్టాలిన్, నల్లంశెట్టి సీతారామయ్య, బోడి సుబ్బారావు, నర్రా విజయ లక్ష్మి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బుర్రా వెంకట శివమ్మ, పిల్లి సుష్మేయు, రాచకొండ శ్రీనివాసరావు, పిల్లి శరత్ బాబు, గడిచె భాను ప్రసాద్, పిల్లి సురేంద్ర, వలమశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


తుప్పట్టిన జగన్‌తో
రాష్ట్రంలో ఆడపిల్లలు
నిజమైన గన్నులతో,
విదేశాల్లో ఆడుకుంటున్న
మహిళా హోం మంత్రి.
నోట్లో యాసిడ్ పోసి..
గొంతు కోసి
నెల్లూరు జిల్లాలో బాలికపై ఘాతుకం
ఒంటరిగా ఉండగా
అత్యాచార యత్నం
వెంకటాచలం, న్యూస్‌టుడే: